## పక్షుల గురించి అదీ ఇదీ!

- శ్రావ్య అయినాపురపు; (తర్జుమా చేసినది: వాసంతి మాఘపు.)

- క్యూబాలోని హమ్మింగ్ బర్డ్ (తేనెపిట్ట వంటి చిన్నపిట్ట) తుమ్మెద కంటె ఏ మాత్రమూ పెద్దగా ఉండదని మీకు తెలుసా?
    - ఆఫ్రికాలోని ఆస్ట్రిచ్ (ఉష్ట్రపక్షి లేదా నిప్పుకోడి) ఎనిమిది అడుగుల ఎత్తువరకు పెరుగుతుందని మీకు తెలుసా? ఇది మానవుని సగటు ఎత్తుకంటె ఎక్కువ.
- గ్రద్ద దానికంటె బరువైన ఎరను వేటాడగలదు. ఆశ్చర్యంకదా!
    - దక్షిణ అమెరికాకి సంబంధించిన ఒకరకమైన డేగ (ఆండియన్ కండోర్) అతి పెద్దదైన పక్షి. 24 పౌండ్ల బరువుండే ఈ పక్షి రెక్కలు చాచినప్పుడు తొమ్మిది అడుగుల పొడవు ఉంటుంది.
- మీకు తెలుసా? బైరి, డేగ జాతికి చెందిన పక్షి (పెరిగ్రైన్ ఫేల్కన్) ఎక్స్‌ప్రెస్ రైలు కన్నా వేగముగా పయనిస్తుంది. అవును, ఇది దాని ఎరను గుర్తించినపుడు, రెక్కలను దాని శరీరమునకు దగ్గరగా ముడుచుకుని గంటకు 220 మైళ్ళ వేగముతో దూసుకుపోతుంది.
    - ఫ్లెమింగో రంగు అది తినే తిండిమీద ఆధారపడుతుందని మీరు ఊహించారా?
- హంసకు సుమారుగా 25000 ఈకలు ఉంటాయని మీకు తెలుసా? ఈ సంఖ్య ఇంచుమించుగా ఏ ఇతర పక్షి ఈకలకన్నా కూడా ఎక్కువ.
    - వడ్రంగిపిట్ట చెట్టు కాండమునకు, బెరడునకు మధ్యప్రదేశములోగల చిన్న క్రిములను, కీటకములను గుర్తించడానికి దాని ముక్కును ఉపయోగిస్తుంది.
- పెలికన్ పక్షికి దాని కడుపులో పట్టే చేపలకంటే, దాని గొంతులో పట్టే చేపలే ఎక్కువ. నమ్మండి, నమ్మకపోండి, ఇది ముమ్మాటికీ నిజం.
    - రామచిలుక ముక్కు చాలా బలంగా ఉంటుంది. దానితో అది చెట్టుపైకి ఎక్కగలదు కూడా! వాహ్వా అంటారా?
- బీ హమ్మింగ్ బర్డ్ (తేనె పిట్టవంటి చిన్న పిట్ట) గూడు కుట్టుపనివారు వేలికి పెట్టుకొను కుడుక (అంగుళిత్రాణము) పరిమాణములో ఉంటుంది. 'హా'శ్చర్యం కదా!
    - పక్షుల గూళ్ళు అవి రాత్రి నిద్రపోవడానికని అనుకుంటున్నారా? అనుకుంటే పప్పులో కాలేసినట్లే! పక్షులు తన పిల్లలను పెంచడానికి మాత్రమే గూళ్ళను కట్టుకుంటాయి.
- ఏదైనా పక్షి ఒంటికాలిపై నించుందంటే, అది దాని పాదాన్ని వెచ్చగా ఉంచుకోడానికి ప్రయత్నిస్తున్నదన్నమాట! మీకు ఈ విషయము కచ్చితముగా తెలుసా?

*మీకు ఈ విషయములు నచ్చి ఉంటాయని ఆశిస్తాము. మళ్ళీ వచ్చే సంచికలో కలుద్దాం!*